# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్



జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస్-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

05

WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU

ANN తెలుగు
మహా పత్రిక





ఖమ్మం
24-12-2024
భద్రాద్రి కొత్తగూడెం



# ఆంధ్ర-తెలంగాణ బోర్డర్‌లో భారీగా ఇసుక అక్రమ రవాణా

ఆంధ్ర-తెలంగాణ బోర్డర్ లో భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఇష్టానుసారంగా మల్లారం మల్కాపురం, నుండి వల్లభి మంగాపురం మీదగా భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు సంబంధం లేనట్టుగా ఉంటున్నారని పలువురు పేర్కొంటున్నారు..


మహా, డిసెంబర్ 23, నేలకొండపల్లి.

03



# ఖమ్మానికే మణిహారం తీగల వంతెన

- కొత్త"ఏడాది"లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి
- ఈ నూతన బ్రిడ్జితో ఆహ్లాదకర ప్రయాణం
- యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలి
- డైవర్షన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి
- బైపాస్, ప్రకాష్ నగర్ బ్రిడ్జిల మరమ్మత్తులు పూర్తి చేయాలి
- అన్ని డివైడర్స్ వంతెనలు ఆధునికరించాలి
- సమీక్ష సమావేశంలో మంత్రివర్యులు తుమ్మల



ఖమ్మం, డిసెంబరు 23, మహా: నగరంలో నిర్మిస్తున్న తీగల వంతెన ఖమ్మం గుమ్మానికి మణిహారంగా నిలుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, తీగల బ్రిడ్జి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరం రాజధాని తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు.



మణుగూరులో జరిగిన సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు

Follow: @ANNTELUGU
మంగళవారం, 24-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మానికే మణిహారం
# తీగల వంతెన







**ఖమ్మం, డిసెంబరు 23, మహా.** ఖమ్మం నగరంలో నిర్మిస్తున్న తీగల వంతెన ఖమ్మం గుమ్మానికి మణిహారంగా నిలుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా తుది హంగుల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి "తుమ్మల నాగేశ్వరరావు"ఆదేశించారు. అండ్ బి శాఖ అధికారులు, తీగల బ్రిడ్జి నిర్మాణ సంస్థ అశోక బిల్డకన్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరం రాజధాని తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మున్నేరు తీగల వంతెన అద్భుతమైన ఆకర్షణతో ఖమ్మానికి ల్యాండ్ మార్క్ కాబోతోందన్నారు. డిసెంబర్ 31 లోగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో అబ్బురపరిచే విధంగా నిర్మించిన తీగల వంతెనను కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ వంతెనతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగడంతో పాటు ఖమ్మం అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. జనవరిలో అట్టహాసంగా ఈ బ్రిడ్జి ప్రారంభోత్సవాన్ని నిర్వహించేలా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం నగరంలోని సూర్యాపేట అశ్వరావుపేట ప్రధాన రహదారిలో 57/150 58/400 రహదారిపై ఈ తీగల వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహారాష్ట్ర నాసిక్ చెందిన ఎంఎస్ అశోక బిల్డకన్ సంస్థ 180.00 కోట్లతో ఈ బ్రిడ్జిని 24 నెలల కాలంలో శరవేగంగా నిర్మిస్తుందని మంత్రి కితాబు ఇచ్చారు. మొత్తం 16 ఫౌండేషనల్లో 12 ఫౌండేషన్లు పిఆర్ మరియు బెడ్ బాక్సులతో సహా పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. స్లాబ్ సెగ్మెంట్స్ నిర్మాణం పూర్తయ్యాయని మిగిలిన పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ ని దారిమళ్లించేందుకు డైవర్షన్ రోడ్డును పాత వంతెనకు సమాంతరంగా నిర్మాణం చేపడుతున్నామని వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. డైవర్షన్ రోడ్డు పాత కాజ్ వే ని తారు రోడ్డు నిర్మించాలని మంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో కూడా ట్రాఫిక్ నియంత్రణకు పాత వంతెనను వాడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలోని బైపాస్ రోడ్ లో గల ఆర్ అండ్ బి బ్రిడ్జ్, ప్రకాష్ నగర్ లోని వంతెన మరమ్మత్తులతో పాటు అన్ని వంతెనల మరమ్మత్తులు శరవేగంగా చేపట్టాలన్నారు. నగరంలోని అన్ని డివైడర్స్ మరమ్మత్తులు చేపట్టాలని అలాగే చిన్న పరిమాణంలో ఉన్న డివైడర్స్ను పోలీస్ శాఖ సహకారంతో నిర్మించాలన్నారు. అన్ని వంతెనలు ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రశాంతమైన ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

## సీఎం కప్ కు రాష్ట్ర స్థాయి జట్టులో నలుగురు ఎంపిక



**నేలకొండపల్లి, డిసెంబర్ 23 మహా:** జిల్లా అధికారులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ పోటీలకు రాష్ట్ర స్థాయి పోటీలకు నేలకొండపల్లి మండలం నుంచి నలుగురు ఎంపికయ్యారు. ఈ నెల 30 న మహబూబునగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో జిల్లా జట్టు నుంచి నలుగురు ఎంపికయ్యారు. అందులో నేలకొండపల్లి మండలంలోని ప్రవీణ్ (చెరువుమాధారం), అజయ్, నవీన్(కొత్తకొత్తూరు), వినోద్ (నేలకొండపల్లి) లకు చెందిన యువకులు ఎంపికయ్యారు. కబడ్డీలో జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ పోటీలో పాల్గొన్న నేలకొండపల్లి జట్టు రెండో స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా మండల క్రీడాకారులను సోమవారం అధికారులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడ నేలకొండపల్లి ప్రతిష్టను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్' జె. మాణిక్యరావు ఎంపీడీఓ యం.యరయ్య మండల పంచాయతీ.అధికారి సి.హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్, పీడీలు రామకృష్ణ. కె.అన్నపూర్ణ, ఉజ్వల, రమాదేవి, పీఈటీ లు ఎస్.ప్రశాంత్ , గోపి .క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం





**బోనకల్, డిసెంబర్ 23, మహా.** బోనకల్ మండలం నారాయణపురం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు పాలాభిషేకం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలు చేయకుండా విగ్రహాల మార్పులు, పేదల ఇళ్ల కూల్చివేతలు, అక్రమ కేసులపై దృష్టి పెట్టి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను విస్మరించిందని విమర్శించారు. గ్యారెంటీల అమలు తుంగలో తొక్కి ప్రజాదరణ పొందిన సంక్షేమ పథకాలను నిలిపివేసి పతనదిశగా రాష్ట్రాన్ని నడిపించుతోందని మండిపడ్డారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కొండ, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు, పార ప్రసాద్, గద్దల వెంకటేశ్వరరావు, జెర్రి పోతుల రవీంద్ర, కనకయ్య, కనకంచి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, డిసెంబరు 23, మహా.** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు . ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్. నాగులు మీరా, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు
Follow: @ANNTELUGU
మంగళవారం, 24-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం


# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

- ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి..
- ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్



బి. బాలమాయా దేవి.




జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు. ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977 దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కారం కాదు.. ప్రేమ తత్వం కావాలి

- కక్ష సాధింపు కాదు.. క్షమాగుణం కావాలి.
- విశ్వశాంతి లో సెమీ క్రిస్మస్ వేడుకలు.




**సత్తుపల్లి, డిసెంబర్ 23, మహా:** కక్ష సాధింపు చర్యలు , ప్రతీకారం తీర్చుకోవడం వదిలి ప్రేమతత్వం పెంచుకోవాలి "అని ప్రబోధించిన జీసస్ సందేశం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ఆచరణీయమని విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు అన్నారు. సోమవారం విశ్వశాంతి లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో ఆదర్శవంతమైన మహానుభావులలో జీసస్ క్రీస్తు ఒకరు అని కొనియాడారు. ఆయన సందేశంలో ప్రేమతత్వం, క్షమాగుణం అతి ముఖ్యమైనవి అని పేర్కొన్నారు. మనకు మన కుటుంబం పట్ల ఎలా ప్రేమ ఉంటుందో.. సమాజం పట్ల కూడా అదే ప్రేమ భావన కలిగి ఉండాలి. (నిన్ను నీ వలే నీ పొరుగు వారిని ప్రేమించు). అనే జీసస్ సందేశాన్ని గుర్తు చేశారు. తప్పు జరిగితే నీ కుటుంబంలో వారిని ఎలా క్షమిస్తావో ఎదుటివారిని కూడా అలాగే క్షమించడం ద్వారా వారిలో మంచి మార్పు వస్తుందని ఏసుప్రభు ప్రబోధించిన సందేశాన్ని గుర్తు చేశారు. తనను సిలువ వేస్తున్న వారిని ఉద్దేశించి ప్రభు ఇలా అంటారు.. అతను అజ్ఞానంతో తెలియక చేస్తున్నాడు .. అతనికి మంచి మనసు ప్రసాదించ భగవంతుడా అని ప్రభువు చేసిన ప్రార్థనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రేమ తత్వము ద్వారా సమాజంలో మార్పు వస్తుందన్నారు. .క్షమా భావన లేనందున సమాజంలో ప్రతీకార చర్యలు, కక్ష సాధింపు చర్యలు పెరుగుతున్నాయి. తద్వారా సమాజంలో అల్లర్లు, యుద్ధాలు, కోర్టు కేసులు, పోలీస్ కేసులు పెరుగుతున్న విషయం గుర్తు చేశారు. జీసస్ లో గల క్షమ, ప్రేమ గుణం వలన ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్నారు. మానవత్వపు విలువలు పెరగాలంటే ప్రేమ, క్షమ కలిగి ఉండాలనే జీసస్ సందేశాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. క్రిస్మస్ తాత వేషధారణ చేసిన చిన్నారులు చాక్లెట్లు పంచారు. ప్రభు గొప్పతనాన్ని తెలిపే నృత్యాలు , పాటలు, క్రిస్మస్ తాత వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి.

# ఆంధ్ర-తెలంగాణ బోర్డర్ లో భారీగా ఇసుక అక్రమ రవాణా



**నేలకొండపల్లి, డిసెంబర్ 23 మహా:** ఆంధ్ర తెలంగాణ బోర్డర్ లో భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఇష్టానుసారంగా మల్లారం మల్కాపురం, నుండి వల్లభి మంగాపురం మీదగా భారీగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు సంబంధం లేనట్టుగా ఉంటున్నారని పలువురు పేర్కొంటున్నారు.. రెవిన్యూ అధికారుల పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా రోజుకు ఒక్కొక్క ట్రాక్టర్ 10 ట్రిప్పులు తోలుకుంటున్న పట్టించుకునే వారు లేరని



అంటున్నారు. ఒక్కొక్క ట్రిప్పు 6వేల నుండి 8 వేల వరకు తోలుకుంటు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా సంబంధిత పై అధికారులు చర్యలు తీసుకొని పర్మిషన్ లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరారు...



పి.డి.యస్.యూ ఖమ్మం

# డివిజన్ కమిటీ ఎన్నికలు

**ఖమ్మం సిటి, డిసెంబరు 23, మహా.** ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థుల ఐక్యత పిలుపుతో ఖమ్మం డివిజన్ కమిటీ ఎన్నికలు జరుగగా, అధ్యక్షుడిగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా పృథ్వి ఎన్నికయ్యారు. కోశాధికారిగా సాదిక్, ఉపాధ్యక్షులుగా వినయ్, చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులుగా యశ్వంత్, సందీప్ సహా మొత్తం పది మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం విద్యార్థులతో కలసి పోరాటాలు నిర్మిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లా యూనివర్సిటీ సాధన, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి కోసం ప్రగతిశీల శక్తులను ఐక్యం చేస్తూ ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు.

# జీవనభృతి అమలు కోసం వినతిపత్రం




**ఖమ్మం సిటి, డిసెంబరు 23, మహా.** ఖమ్మం జిల్లా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మూడు ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతులను కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వారికి జీవనభృతి, రైతుబంధు అందించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన నెలకు 1000 రూపాయల జీవనభృతి ఇప్పటికీ అమలుకాని పరిస్థితి ఉందని రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు విమర్శించారు. హామీలు వెంటనే అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెంటాల యాదగిరి, సోమనపల్లి వెంకటేశ్వర్లు, చల్లా రాజు, ఈర్ల వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
మంగళవారం, 24-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పి.వి.కి ఘన నివాళి




**ఖమ్మం సిటి, డిసెంబరు 23, మహా.** భారత మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వేంకట నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘన నివాళి నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నరసింహారావు భారత రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. న్యాయవాది, రచయితగా తన కెరీర్‌ను ఆరంభించిన నరసింహారావు 199196 కాలంలో దేశాన్ని ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించారని గుర్తుచేశారు. తెలుగువారిలో ప్రధాని పీఠాన్ని అధిరోహించిన ఏకైక నేతగా ఆయన ప్రత్యేకతను చాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్తా సీతారాములు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మద్దినేని రమేష్, బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించండి

- అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం, డిసెంబర్ 23:మహా.** భూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని



అదనపు కలెక్టర్ సూచించారు.

రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

## సరికొండ వీరంరాజు గారి జ్ఞాపకార్థం
# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**తల్లాడ డిసెంబర్ 23 (మహా న్యూస్):** తల్లాడ మట్టమ్మ హోటల్ నిర్వాహకులు స్వర్గీయ సరికొండ వీరంరాజు జ్ఞాపకార్థం వారి మనవడు సరికొండ అప్పలరాజు, లక్ష్మీ పద్మావతి దంపతుల కుమారుడు లోకేష్ రాజు సోమవారం తల్లాడలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా తల్లాడలోని క్రీస్తు సంఘం చర్చిలో నిరుపేదలకు వీటిని అందించారు. ఈ సందర్భంగా లోకేష్ రాజు మాట్లాడుతూ తన తాత జ్ఞాపకార్థం పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పేదలను గుర్తించి ఇవ్వటం జరుగుతుందని, అలాగే ఈ ఏడాది కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు, అనాధలకు సుమారు 50 మందికి పైగా దుప్పట్లో అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇశ్రాయేలు, సంఘస్తులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**నేలకొండపల్లి, డిసెంబర్ 23 మహా:** బీ.ఆర్. అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన గా మంగళవారం జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు కోరారు. మండల ' కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సంజీవరెడ్డి భవన్ నుంచి జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కు నిరసన ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. కావునా కార్యకర్తలు, వివిధ సంఘాల బాధ్యులు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదరి జెర్రిపోతుల అంజిని, జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు, మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, సోమనబోయిన సాయినవీన్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన దాతలకు
# సన్మానం

**వైరా, డిసెంబరు 23, మహా.** వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించిన కట్టా కృష్ణార్జునరావు, వారి సతీమణి స్వరూపరాణిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనమా విశ్వేశ్వరరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, రంగా జన్నయ్య, పెనుగొండ రామారావు, నూకల వాసు, వజీనేపల్లి చక్రవర్తి, వీరబాబు యాదవ్, ఇతర భక్తులు పాల్గొన్నారు.

# వైరాలో కళావేదిక నిర్మాణానికి వినతి



**వైరా, డిసెంబరు 23, మహా.** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో కలసి వైరా పట్టణంలో కళావేదిక నిర్మాణానికి స్థలం, భవనం మంజూరు చేయాలని స్థానిక కళాకారులు కోరారు. వైరా పట్టణం ఖమ్మం జిల్లాలో కళాకారులకు ప్రసిద్ధి చెందింది. గతంలో రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు నిర్వహించిన చరిత్ర ఉన్నది.

స్వాతంత్ర్య పోరాటంలో వైరా కళాకారులు తమ కళారూపాలతో పోరాట స్ఫూర్తి కలిగించారని, ప్రస్తుతం కళావేదిక లేకపోవడం వల్ల కళాకారులు నిరుత్సాహానికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. నిరంతర కళాప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు కళారూపాలను అందుబాటులో ఉంచేలా కళావేదిక నిర్మాణం అత్యవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో కుటుంబరావు, చల్లా కృష్ణారావు, వెంకటేశ్వరరావు, పాషా, పూర్ణకంటి రామారావు, గోపాలకృష్ణారెడ్డి, పూరుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
మంగళవారం, 24-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం


# వైద్యశాలలోని అభివృద్ధి పనులపై కలెక్టర్ అసంతృప్తి

## నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే బిల్లులు నిలిపివేస్తా : కలెక్టర్ జితేష్ వి పాటిల్



హాస్పిటల్ నూతన నిర్మాణ స్థలం మ్యాప్ ను పరిశీలిస్తున్న కలెక్టర్



హాస్పిటల్ తనిఖీ చేస్తున్న కలెక్టర్ దృశ్యం

**ఇల్లందు, డిసెంబర్ 23, మహా :** ఇల్లందు ప్రభుత్వ వైశాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు 65 లక్షలతో వైద్యశాలలో నిర్వహిస్తున్నటువంటి పలు రకాల అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలిస్తూ పనుల లో కొరవడిన నాణ్యత ప్రమాణాల పట్ల అసంతృప్తి అసహనం వ్యక్తం చేశారు. పనుల పర్యవేక్షణ సంబంధించిన అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లకు సరైన సూచనలు సలహాలు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి పనులు ఎక్కడ సరైన నాణ్యత ప్రమాణాలు పాటించినట్లు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీర్మార్చుకొని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా 30 పడకాలుగా ఉన్న ఇల్లందు వైద్యశాలను వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు నూతన భవన నిర్మాణం కోసం ఇప్పటికే నిధులు మంజూరై నిర్మాణదారులు సైతం సిద్ధంగా ఉన్నందున తగినంత స్థలం గుర్తించే పనిలో భాగంగా మూసివేయబడిన జీకే ఓసి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి స్థలానికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి జీఎం కృష్ణయ్యను సైతం పిలిపించి ఆ స్థలం వైద్యశాల నిర్మాణానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీఎం మాట్లాడుతూ ఇంకా ఆ స్థలంపై మా సంస్థకు ఐదు సంవత్సరాల గడువు ఉందని ఇక్కడినుండే నూతన నిర్మాణ ఓసికి సంబంధించిన పనులను కొనసాగిస్తున్నామని కలెక్టర్ కి తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఇల్లందు నియోజకవర్గ పరిధిలో అని ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మించే మంద పడకల వైద్యశాలకు అవసరమైన అనువైన స్థలం కేటాయింపుకు సింగరేణి సహకరించాలని సాధ్యమైతే ప్రస్తుతం గుర్తించిన స్థలాన్ని వైద్యశాల నిర్మాణం కోసం కేటాయించాలని విజ్ఞప్తి ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డి సి హెచ్ ఓ రవి బాబు అధికారులు వున్నారు.

# ప్రేమ త్యాగానికి ప్రతీక క్రిస్మస్

## ఎమ్మెల్యే కోరం కనకయ్య



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు, డిసెంబర్ 23, మహా :** ప్రేమ త్యాగం సహనంలకు ప్రత్యేకగా నిలిచే పండుగ క్రిస్మస్ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. అధికారికంగా సోమవారం 24 ఏరియా సింగరేణి కమిటీ హాల్లో నిర్వహించినటువంటి సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ, నాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రేమ త్యాగం సహనంతో పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కార్యక్రమానికి హాజరైన క్రైస్తవ సోదరులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, డిఎస్పి చంద్రబాబు, సిఐ సత్యనారాయణ పాస్టర్లు డేవిడ్ రాజేశ్వరరావు, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌస్ శంకుస్థాపన



**వైరా, డిసెంబరు 23, మహా.** వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌసుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం ప్రారంభించారు. స్థానిక మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో భూమి పూజ నిర్వహించబడింది. ఈ సందర్భంగా, గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, "ఈ మోడల్ హౌస్ ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి కలను నెరవేర్చే మార్గంగా ఉంటుంది" అని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజాశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ పుల్లయ్య, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, బొళ్ళ గంగారావు, ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 23, మహా**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి టీఎస్ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్స్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో యూత్ కాంగ్రెస్ నాయకుల పర్యవేక్షణ



ఖమ్మం నగరం, 27వ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలను యువజన కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షించారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేజెండ్ల సాయి కుమార్, ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్, వైరా అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సత్యం నిప్పు, 27వ డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం, పులి ఉపేందర్, ఎం.డి. జానీ, అంతమల్ల మల్లేష్, చింతల వెంకన్నలు పేద ప్రజల ఇళ్లకు వెళ్లి సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల ఇళ్ల కలలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టుకు సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేద ప్రజల సమస్యలు పరిశీలించి, సర్వే నిర్వహణను సమర్థవంతంగా పూర్తి చేయడంలో నాయకులు కీలక పాత్ర పోషించారు.

# ఫామ్ ఆయిల్ సాగు బహుబాగు

## రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి..

- తక్కువ పెట్టుబడితో అధిక లాభం
- రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు
- భారీ రాయితీతో డ్రిప్పు పరికరాల అందజేత
- సబ్సిడీపై మొక్కలు, ఎరువుల పంపిణీ





**మణుగూరు, డిసెంబర్ 23, మహా :** ఒకప్పుడు రైతులు వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలను ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే రైతన్నలు నేడు సరికొత్త సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. అధిక లాభాలు వచ్చే పంటలు ఏజెన్సీలో ఎందుకు సాగు చేయలేమని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశామన్నది కాదు, ఎంత లాభాలు గడించామన్నదే ముఖ్యం అన్నట్లుగా, రెండు ఎకరాలైనా నిత్యం చేతికి డబ్బు అందే పంటల వైపు ఆసక్తి చూపుతున్నారు. సాంప్రదాయ పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులు తమ పొలాల్లో పామాయిల్ పంటను సాగు చేస్తూ అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి రాబట్టే విధంగా రైతులు ముందుకు సాగుతున్నారు. మరో వైపు ప్రభుత్వం కూడా పామాయిల్ సాగుకు ప్రోత్సాహాలు అందిస్తుండటంతో నియోజకవర్గంలోని అశ్వాపురం, పినపాక, మణుగూరు మండలాలలో పామాయిల్ సాగు రోజురోజుకు విస్తరిస్తోంది. ఈ మధ్యకాలంలో పలు గ్రామాలలో అన్నదాతలు వందల ఎకరాలలో ఆయిల్ పామ్ ను సాగు చేస్తున్నారు.

**రైతుల్లో పెరుగుతున్న ఆసక్తి**

నీటి వసతి పుష్కలంగా ఉండే ప్రాంతాలు ఆయిల్ పామ్ సాగునీటి ఎంతో అనుకూలంగా ఉంటాయి. అయిల్ పామ్ సాగు చేస్తే చీడ పీడలు, పురుగులు, క్రిమి కీటకాల బెడద చాలా తక్కువగా ఉండడం వల్ల ఈ పంటపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. పంట సాగు ప్రారంభించిన తరువాత నాలుగైదు సంవత్సరాలు కష్టపడితే ఆ తరువాత ఎక్కువ శ్రమించకుండానే ఫలితం పొందే అవకాశం ఉంటుంది. అతి తక్కువ ఖర్చుతో పండే ఈ పంట గాలివాన వీచినా ఎలాంటి నష్టం వాటిల్లదు. ఎకరానికి 10టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుంది. ఖర్చులు పోనూ ఎకరాకు లక్ష రూపాయలకు పైగానే ఆదాయం పొందడానికి అవకాశం ఉంది.

**తక్కువ పెట్టుబడితో అధిక లాభం**

ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల సబ్సిడీలు ఇస్తున్నాయి. మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోంది. పంట నాటిన ఐదో ఏట నుంచి 25ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్ పామ్ తోటల ఫలసాయం లభిస్తుంది.నమ్మకమైన రాబడి, మార్కెట్‌లో ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు పామాయిల్ సాగుకు ఆసక్తి చూపుతున్నారు.

**రైతులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు**

ఆయిల్ పామ్ సాగును పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నది. ఎకరాకు 50 నుంచి 57 మొక్కలు అవసరం ఉండగా ప్రస్తుతం వాటిని పూర్తి ఉచితంగా అందజేస్తున్నది. డ్రిప్ సిస్టమ్ కోసం బీసీలకు 90 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ ఇస్తున్నది. పన్నెండున్నర ఎకరాల వరకు రైతులు రాయితీలు పొందే అవకాశం ఉంది. పంట ఎదుగుదల కాలంలోనూ కొంత నగదును ప్రభుత్వం ప్రోత్సాహకంగా అందిస్తున్నది.



**ఎకరాకు రూ.2లక్షల ఆదాయం**

నీరు నిలువని లోతైన ఒండ్రు నేలలు, అధిక సేంద్రియ పదార్థం కలిగి, నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగి ఉండి, నీరు సమృద్ధిగా ఉన్న సారవంతమైన నేలల్లో ఆయిల్ పామ్స్ సాగు చేస్తే నాలుగేండ్ల నుంచి 30 ఏండ్ల వరకు నిరంతర ఆదాయం పొందవచ్చు. నాలుగేండ్ల తర్వాత దిగుబడులు మొదలవుతాయి. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్ ఆయిల్ పామ్ కాయలకు టన్నుకు 23 వేలకు పైగానే ధర ఉంది. ఈ లెక్కన ఎకరాకు రూ.2లక్షల ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. డ్రిప్ ద్వారా మొక్కలు ఎండిపోకుండా నీరు సమృద్ధిగా అందిస్తే దిగుబడులు మరింతగా వస్తాయంటున్నారు. మొదటి సంవత్సరం కొంత పెట్టుబడి కాగా.. రెండో సంవత్సరం నుంచి కాత వచ్చే వరకు పెద్దగా పెట్టుబడి అవసరం ఉండదు. మూడేండ్ల వరకు మొక్కల మధ్య మొక్కజొన్న, మిరప, పూలు, పెసలు, మినుము, నువ్వులు, కూరగాయలను అంతరపంటగానూ సాగు చేసుకోవచ్చు. అకాల వర్షాలు, గాలి బీభత్సం వచ్చినా తోటలకు నష్టం ఉండదని, పశువులు, కోతులు కూడా పంటలను నష్టపర్చలేవని అధికారులు పేర్కొంటున్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులను ప్రభుత్వపరంగా ప్రోత్సహిస్తే జిల్లాలో వేలాది ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉంది.

# ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు

**ఇల్లందు, డిశంబర్ 23, మహా :** బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన ఇల్లందులో సింగరేణి దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా ఏరియా పరిధిలోని గనుల, విభాగాలలో పతాక ఆవిస్కరణ చేసారు. అనంతరం జియం కార్యాలయంలో బొగ్గు నిక్షేపాలను గుర్తించి వెలికి తీసిన డా.విలియం కింగ్ విగ్రహానికి జియం వి. కృష్ణయ్య పూలమాల వేసి,సింగరేణి జెండాను ఆవిష్కరించారు. ఇల్లందులోని మొట్టమొదటి గని కొత్తపూసపల్లి గ్రామంలో సింగరేణి పతాక ఆవిస్కరణ చేసి గ్రామా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సాయంత్రం సింగరేణి హైస్కూల్ బ్లాక్ డైమండ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ లను జియం వి. కృష్ణయ్య , ఎం.ఎల్.ఎ. కోరం కనకయ్య, సేవ అద్యక్షురాలు వి. రమ తదితరులు ప్రారంబించారు.

ఇల్లందుకు పూర్వ వైభవం తీసుకొస్తాం : ఎమ్మెల్యే కోరం ఇల్లందులో నిర్వహించినటువంటి సింగరేణి దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ ఏర్పాటు చేసినటువంటి వివిధ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన ఇల్లందు కు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశానికి విద్యుత్ కాంతులు అందజేస్తున్న సింగరేణినీ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది అన్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం.బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అద్యక్షుడు శివ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారులు కృష్ణమోహన్ రావు, గోవింద రావు, డిజియం (పర్సనల్) జీవి.మోహన రావు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె సారయ్య, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



స్టాల్స్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



విలియం కింగ్ కు పూలమాల వేస్తున్నా జిఎం

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
మంగళవారం, 24-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం






# సామూహిక అనఘాష్టమి వ్రతాలు

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 23, మహా:** ఖమ్మం నగరం, 45వ డివిజన్ మామిళ్ళగూడెం బస్ డిపో రోడ్ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమండపంలో సోమవారం అనఘాష్టమి వ్రతాలు భక్తి పరవశంగా నిర్వహించారు. అవధూత దత్తపీఠాధిపతి పరమపూజ్య జగద్గురు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్తపీఠ ఉత్తరాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వార్ల ఆశీస్సులతో కార్యక్రమం నిర్వహించబడింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ వ్రతాలలో గురువందన, గురు పాదుకాపూజ, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, నీరాజన మంత్రపుష్ప సేవలు వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగి, భక్తులకు సేవలందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కోనా గోవిందరావు, వజినేపల్లి నరసింహారావు, బిజ్జాల ఈశ్వరరావు, పెరుగు వెంకటరమణ పాల్గొని భక్తులకు సహాయసహకారాలు అందించారు. సుమారు 600 మంది భక్తులు ఈ వ్రతాలలో పాల్గొని పుణ్యఫలాలను పొందారు.

# సురక్షిత గ్రామాలను నిర్మించడానికి కృషి చేద్దాం

## పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు



**ఖమ్మం సిటి, డిసెంబర్ 23, మహా:** మానవ అక్రమ రవాణా లేని, బాల్యవివాహ రహిత, బాలలపై లైంగిక దాడులు లేని సురక్షిత గ్రామాలను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా సహకరించాలని పోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తనికెళ్లలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన నరసింహారావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా సమస్య ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని, దీనిని నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. మానవ అక్రమ రవాణా దారులు వివిధ రూపాల్లో మన చుట్టూ ఉంటారని, వాటిని గమనించడంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అక్రమరవాణా ప్రపంచంలో అతిపెద్ద మూడవ నేరంగా భావించబడుతోందని తెలిపారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటిని నివారించేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. బాలికలకు ఉన్నత విద్యనిచ్చి, వారిని ప్రతి రంగంలో రాణింపచేయడం ద్వారా మహిళా సాధికారతను పెంచే దిశగా ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వశిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం సిటి, డిసెంబర్ 23: మహా:** 13 రోజులుగా సమ్మె చేస్తున్న సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సమ్మెను పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన తెలిపారు. కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సోమవారం సిపిఐ పక్షాన పూర్తి మద్దతు తెలిపారు. ఆందోళన చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం తగదన్నారు. ముఖ్యమంత్రి తక్షణం జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని సురేష్ డిమాండ్ చేశారు. సర్వ శిక్షా ఉద్యోగుల శ్రమ దోపిడీ జరుగుతుందని వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని లేదంటే వేతన సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న ప్రభుత్వం కస్తూర్భా, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. మద్దతు



తెలిపిన వారిలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు నంబూరి శంకర్రావు ఉన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు నివాళులర్పించిన నారపోగు వెంకట్

## తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు హాజరు

**తల్లాడ డిసెంబర్ 23 (మహా న్యూస్) :** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ నివాళులు అర్పించారు. సోమవారం హైదరాబాదులోని పివి ఘాటు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, శీలం కోటారెడ్డి, ఎర్రి నరసింహారావు, బానోతు నరసింహారావు నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా దేశానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని, ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని కోరారు.





## డివైడర్‌ను ఢీకొని ధ్వంసమైన కారు

**ముదిగొండ డిసెంబర్ 23(మహా న్యూస్ ):**నేలకొండపల్లి నుండి ఖమ్మం వైపు సోమవారం అతివేగంగా వెళ్తున్న కారు జాతీయ రహదారి ఫ్లైఓవర్ డివైడర్ను ఢీకొని నుజ్జునుజ్జయి ధ్వంసం కాగా కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

# జయప్రదం చేయండి

### *గోడపత్రిక ఆవిష్కరణ సంఘం నాయకులు*




**పాలేరు డిసెంబర్ 23, మహా:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) తెలంగాణ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలకు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మండల నర్సయ్య కోరారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రం లోని ఎంఈవో కార్యాలయ ఆవరణంలో టీఎస్ యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి మండల విద్యా శాఖధికారి రాయల.వీరస్వామి, సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి మండవ. నర్సయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరింపజేసి , ఉపాధ్యాయులు అందరిని విద్యా మహాసభలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కూసుమంచి మండల అధ్యక్షులు చిలకల. శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులు కె.నాగలక్ష్మి, కార్యదర్శులు బాబూరావు,వీరబాబు, సీనియర్ సభ్యులు విక్రమ్ రెడ్డి, సుజాత, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**బోనకల్,డిసెంబర్23,మహా:** మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు 20 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యులు చలి తీవ్రత తో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందించడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఒక వైపు చలి మరోవైపు డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున ఖమ్మం పట్టణంలో పరిసర ప్రాంతంలో రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన వెంట సభ్యులు ఉన్నారు.



# ట్రాక్టర్ దొంగలను పట్టుకున్న కూసుమంచి పోలీసులు

### ఐదుగురు అరెస్ట్.. రిమాండ్.. 2 ట్రాక్టర్లు, 7 ట్రక్కులు స్వాధీనం

### విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించిన సీఐ సంజీవ్

**పాలేరు, డిసెంబర్ 23,మహా:** రెండు జిల్లాల్లో ట్రాక్టర్లను చోరీ చేస్తూ విక్రయాలు చేస్తున్న ఐదుగురు నిందితులను కూసుమంచి పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లతో పాటు ట్రక్కులను స్వాధీనం చేసుకున్న కూసుమంచి పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కూసుమంచి సీఐ సంజీవ్ తెలిపారు. సోమవారం కూసుమంచి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చోరీకి సంబంధించిన వివరాలను కూసుమంచి సీఐ సంజీవ్ వివరించారు. కూసుమంచి, నెలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలతో పాటు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో ట్రాక్టర్ లు, ట్రక్కులు దొంగతనాలు జరుగుతున్నాయి. ఇటీవలే కొన్ని సంఘటనలు చోటు చేసుకోగా, అట్టి దొంగతనాలు పై పోలీసులు నిఘా పెట్టారు. కాగా దొంగతనాలపై నిఘా పెంచామని, అందులో భాగంగానే ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో గత కొద్ది రోజులుగా కూసుమంచి శివారు లో గల క్రషర్ మిల్ వద్ద కూసుమంచి ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేయచుండగా రెండు ట్రాక్టర్ లు వేసుకొని వస్తున్న ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లు సీఐ తెలిపారు. దీంతో డ్రైవర్ల అయినా సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, కొక్కిరేణి గ్రామానికి చెందిన నూకా వీరబాబు, దాసరి నాగరాజు, గరేడెపల్లి మండలం, వెలదండి గ్రామానికి చెందిన దేవర శ్రీధర్ లను ఆపి పరిశీలించి విచారించగా ట్రాక్టర్లకు ఎలాంటి ఆధారాలు చూపించలేదు. దీంతో ఆ ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు పూర్తి స్థాయిలో విచారించగా ట్రాక్టర్లను, ట్రక్కులను దొంగిలించినట్లుగా తెలిపారు. వారి వద్ద దొంగలించిన 2ట్రక్కులును, వారు దొంగతనమునకు ఉపయుగించిన రెండు ట్రాక్టర్ ఇంజనులును కూసుమంచి, నెలకొండపల్లి, ఖమ్మం రూరల్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిదిలో దొంగతనం చేసి అమ్మిన 5 ట్రక్కులను దొంగతనం చేశారని తెలిపారు. వారు దొంగతనం చేసిన ట్రక్కులను చేగొమ్మ కి చెందిన బొల్లం సైదులు, నేలపట్ల చెందిన నూకల చిన్న సైదులుకు అమ్ముతారు అని తెలిపారు. ముగ్గురు కలిసి పథకం ప్రకారం ట్రాక్టర్ ట్రక్కులను దొంగతనాలు చేస్తున్నారు అని కూసుమంచి సీఐ సంజీవ్ తెలిపారు. బొల్లం సైదులు, నూకల చిన్న సైదులు కూడా ట్రక్కులు తీసుకున్నట్లు నేరం ఒప్పుకొన్నారని, వారు దొంగతనం చేసిన ఒక్కొక ట్రక్కును రూ.60, 000లకు అమ్మారని వెల్లడించారు. అట్టి వ్యక్తులను ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించామని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన కూసుమంచి ఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శ్రీశైలం, గోపి, హోంగార్డు రాంబాబు, రమేష్ లను కూసుమంచి CI సంజీవ అభినందిచారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా మోటర్ల చోరీలు జరుగుతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆ దొంగతనాలు పై కూడా నిఘా పెట్టామని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలం ఎస్ఐ లు పాల్గొన్నారు.



# నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలపై జరిమానా

**ఖమ్మం సిటి, డిసెంబర్ 23, మహా:**

ఖమ్మం 39వ డివిజన్, శివాలయం బజార్‌లోని కంచర్ల. కిషోర్ షాప్‌లో ప్లాస్టిక్ రైడింగ్ చేస్తుండగా, 50 కిలోల నిషేధిత 120+ మైక్రాన్స్ పరిమాణంలో ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం గుర్తించబడింది. ఈ ఘటనతో షాప్ యజమానికి 10,000 రూపాయల జరిమానా విధించబడింది. ఈ రైడింగ్‌లో సూపర్వైజర్ సాంబయ్య , సానిటరీ ఇన్స్పెక్టర్ మల్లయ్య , బంగారి, ఫణి కుమార్, దుర్గాప్రసాద్, రమేష్, రాంబాబు, డి ఆర్ ఎఫ్ టీం జవాన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఇకపై ఎవరైనా తమ దుకాణాలలో ఇలాంటి నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉంచితే, కఠినంగా జరిమానా విధించబడుతుందని అధికారులు తెలియజేసారు.

